
# వందశాతం ఓటింగ్ జరగాలి

- ఓటర్లు చైతన్యవంతులు కావాలి
- ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యపర్చాలి
- జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు విస్తృతం
- దివ్యాంగ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్
- సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 6: జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని నోడల్ అధికారులకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రవాణాశాఖ, పరిశ్రమలు, డీడబ్ల్యూవో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. పీడబ్ల్యూడీ ఓటర్ల మార్కింగ్ చేసిన జాబితా మేరకు పోలింగ్ కేంద్రాల వారీగా ఎంత మందికి రవాణా సౌకర్యం అవసరమనే విషయంపై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారికి సూచించారు. 80 ఏండ్లు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యాంగ ఓటర్లు తమ ఇంటి దగ్గర నుంచే ఓటు వేసే వెసులుబాటు ఉందన్నారు. వీరికి అవసరమైన పోస్టల్ బ్యాలెట్‌ను (12డీ) బీఎల్‌వోలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 40 శాతానికి మించి వైకల్యం ఉన్న దివ్యాంగులకు మాత్రమే ఇంటి నుంచి ఓటు వేసేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. పరిశ్రమల్లో పని చేస్తున్న వర్కర్లు, వారి కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు 712 పరిశ్రమల్లో 712 ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించినట్లు తెలిపారు. బుధవారం నుంచి స్పెషల్ మొబైల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్లకు ఈవీఎం వీవీ ప్యాట్లపై ఓటింగ్ వేయడంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ఓటు వేసేలా చైతన్యపర్చాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద, పీడబ్ల్యూడీ సీనియర్ సిటిజన్లకు ఏర్పాటు చేసిన వసతులపై ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పీడబ్ల్యూడీ, సీనియర్ సిటిజన్ల కోసం ర్యాంపు, వీల్ చైర్, వెయిటింగ్ ఏరియా, తాగునీరు, మరుగుదొడ్ల తదితర సౌకర్యాలు ఉంటాయని చెప్పాలని సూచించారు. కళాజాత బృందాలు ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. సంగారెడ్డి జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో నగేశ్, స్వీప్ నోడల్ అధికారి అఖిలేశ్‌రెడ్డి, డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్ శివలింగయ్య, పీడబ్ల్యూవో సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సదాశివపేట : బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో ప్రచారం చేస్తున్న చింతా ప్రభాకర్ తనయుడు సాయినాథ్

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

- సదాశివపేట మున్సిపాలిటీ, మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మరంగా ప్రచారం
- ప్రతిపక్షాల మాయమాటలను నమ్మొద్దు
- చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని వేడుకోలు

సదాశివపేట/ సంగారెడ్డి అర్బన్, నవంబర్ 6 : సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దని, బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటి గడపను తట్టి ఓటర్లతో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. ప్రతిపక్ష నాయకులు మోసపూరిత హామీలతో వస్తున్నారని, వారి మాటలు నమ్మి ఓటు వేయొద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చీల మల్లన్న, కో ఆప్షన్ సభ్యుడు కోడూరి అంజన్న, వార్డు అధ్యక్షుడు సున్నం కిరణ్, వార్డు ఇన్‌చార్జి చింతా ఆనంద్‌కుమార్, బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు బిట్ల ప్రేమ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ జయరాంగౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆయూబ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా రాజు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు..**

సదాశివపేట మండలంలోని వెంకటాపూర్, బొబ్బిలిగామ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ మద్దికుంట శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిల్‌గావ్ వార్డు సభ్యుడు రమేశ్, కృష్ణారెడ్డితోపాటు 100 మంది యువకులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆరిఫోద్దీన్, ఎంపీటీసీ సత్యనారాయణ, సర్పంచ్‌లు నల్లోల కుమార్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం**

సంగారెడ్డి నియెజకవర్గ బీఅర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ తనయుడు సాయినాథ్ తండ్రి విజయం కోసం సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి చింతా ప్రభాకర్‌కు ఓటేయాలని కోరారు. సంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే చింతా ప్రభాకర్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ హామీలను నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మజీ కౌన్సిలర్ శ్రీరాంవెంకట్, నర్సింహులు కౌన్సిలర్ విష్ణు, నేతలు అశోక్, ఆసిఫ్, అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.



సదాశివపేట : 16వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ తదితరులు



కొండాపూర్ : అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం

# నేడు మంత్రి హరీశ్‌రావు రాక

- సదాశివపేట, జోగిపేట పట్టణాల్లో పోలింగ్ బూత్ ఇన్‌చార్జిలతో సమావేశం
- హాజరుకానున్న జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీరెడ్డి అభ్యర్థులు చంటిక్రాంతికిరణ్, చింతా ప్రభాకర్

సంగారెడ్డి నవంబర్ 6 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల సమరంలో బీఆర్ఎస్ దూసుకుపోతున్నది. ఐదు అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డి జిల్లాలోని బీఆర్ఎస్ శ్రేణులను ముందుకు నడిపిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు చంటి క్రాంతికిరణ్, చింతా ప్రభాకర్, భూపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావుకు మంత్రి హరీశ్‌రావు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. ఇటీవల సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్ లెవల్ ఇన్‌చార్జిలతో మంత్రి సమావేశమయ్యారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించారు. బూత్ స్థాయి ఇన్‌చార్జిలతో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేస్తున్నారు. అందోలు నియోజకవర్గంలోని బూత్‌స్థాయి ఇన్‌చార్జిలు, నేతలతో మంగళవారం జోగిపేటలో సమావేశం కానున్నారు. సమావేశానికి ఎమ్మెల్యే క్రాంతికిరణ్, జెడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, నేతలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేటలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో మంత్రి హరీశ్‌రావు సమావేశం కానున్నారు. మంత్రితోపాటు ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ హాజరుకానున్నారు.

**IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE AT : ZAHEERABAD**
**O.S.No. 51 OF 2018**

**Between:**
Susheelamma & others ...Petitioners
A N D
Siddamma & others ...Respondent

**PUBLIC NOTICE**

To
P.Amitha, W/o. B.Thirupathi Reddy, Aged about Major, Occ: Agriculture, R/o. Ranjole Village, Zaheerabad Mandal, Sangareddy District, Telangana State.

Take notice that Petitioner filed the above suit for Partition and separate possession against you i.e., Defendant before the said Hon'ble Court. The case is posted on 09-11-2023. For appearance before the said Court on the said date at 10.30 a.m. If anyone has any claim or objection appear before Hon'ble Senior Civil Judge Court at Zahirabad on above said date and time by person or through Advocate, otherwise on the said date and time before the said Court the case will be decided as per law.

//BY ORDER OF THE COURT//
**G. SRINIVAS REDDY**
Advocate, Zahirabad,
**Ph: 8008218113**

Date:
Place: Zahirabad

**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD.**
**O.S.No. 284 OF 2018.**

**Between:**
Thulashamma ...Petitioner
A N D
Thukka Reddy and others. ...Respondents

**PUBLIC NOTICE**

To
1. Kalavathi, D/o. Adivi Reddy, Aged Major, Occ: Agriculture, R/o. Chinna Hyderabad Village, Zaheerabad Mandal, Sangareddy District, Telangana State.
2. Sujatha, D/o. Adivi Reddy, Aged Major, Occ: Agriculture, R/o. Chinna Hyderabad Village, Zaheerabad Mandal, Sangareddy District, Telangana State.

Take notice that Petitioner filed the above suit for Partition and separate possession against you i.e., Defendant before the said Hon'ble Court. The case is posted on 09-11-2023. For appearance before the said Court on the said date at 10.30 a.m. If anyone has any claim or objection appear before Hon'ble Senior Civil Judge Court at Zahirabad on above said date and time by person or through Advocate, otherwise on the said date and time before the said Court the case will be decided as per law.

//BY ORDER OF THE COURT//
**G. SRINIVAS REDDY**
Advocate, Zahirabad,
**Ph: 8008218113.**

Date:
Place: Zahirabad.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
**NT-320535**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**కనబడుట లేదు**



పేరు: కె. రాములు
వయస్సు: 50 సం॥రాలు

ఈ ఫోటోలోని వ్యక్తి పేరు కె. రాములు, వయస్సు: 50 సం॥రాలు, తెల్లాపూర్ గ్రామం, రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా, పిన్ - 502032, ఇతను గత 3 రోజుల నుంచి కనబడుటలేదు. ఇతనికి కొంచం కుడి చేయి మరియు కుడి కాలుకు పక్షవాతం ఉన్నది. లేత పింక్ షర్ట్ మరియు బ్లాక్ ప్యాంట్ వేసుకొని ఉన్నాడు. కావున దయచేసి ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. ఈ క్రింది నెంబర్లుకు ఫోన్ చేయగలరని కోరుతున్నాం.

సెల్ నం. 9502666441, 9666441545